




SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 17 డిసెంబర్ 2022







# పంటలు నష్టపోతే ప్రభుత్వం చోద్యం చూస్తోంది



*రైతుల్ని పలకరించే నాధుడు లేడు
*రాష్ట్రంలో ప్రభుత్వం ఉందో లేదో తెలియడం లేదు
*నష్టపోయిన పంటకు ఎకరాకి రూ. 10 వేల తక్షణ పరిహారం ప్రకటించాలి
*రైతుకి రాజకీయం.. కులం అంటగడుతున్నారు
*ప్రతి రైతుకీ పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలి
*వైసీపీ పాలనలో రైతులు వ్యవసాయం అంటే భయపడుతున్నారు
*తెనాలి, కొల్లిపర మండలాల్లో నష్టపోయిన పంటల్ని పరిశీలించిన శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: వైసీపీ పాలనలో రైతాంగం – వ్యవసాయం అంటే ఆలోచించే పరిస్థితులు వచ్చాయని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. తుపాను వచ్చి పంటలు నష్టపోతే పలకరించే నాథుడు లేడని ఆరోపించారు. కౌలు రైతుల్ని అసలు పట్టించుకునే పరిస్థితులే లేవన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందో లేదో తెలియడం లేదన్నారు. రైతుకి రాజకీయం.. కులం అంటగట్టడం ఏమిటని ప్రశ్నించారు. శుక్రవారం తెనాలి, కొల్లిపర మండలాల్లో తుపాను ప్రభావంతో నష్టపోయిన పంటలను పరిశీలించారు. తేలప్రోలు, అత్తోట గ్రామాల పరిధిలో మొలకలు వచ్చేసిన వరిని రైతులు శ్రీ మనోహర్ గారికి చూపించారు. ఇంత నష్టం వచ్చినా కనీసం పంట నష్టం అంచనా వేసేందుకు కూడా ఎవ్వరూ రాలేదని వాపోయారు. కాలువల నిర్వహణ సరిగా లేకపోవడం వల్లే ఎక్కువ నష్టం వాటిల్లిన విషయాన్ని వివరించారు. అనంతరం శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మీడియాతో మాట్లాడుతూ..."రైతు పరిస్థితి దారుణంగా ఉంది. వరుసగా మూడేళ్లుగా పంటలు నష్టపోతూనే ఉన్నారు. తెనాలి, కొల్లిపర మండలాల్లో కలిగిన పంట నష్టం చూస్తే బాధ కలుగుతోంది. ప్రభుత్వం, యంత్రాంగం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందో అర్ధం అవుతోంది. వీఆర్వోలు, వాలంటీర్లు, వ్యవసాయ అధికారులు ఎవ్వరూ పొలాల్లోకి రాలేదు. వేల కోట్లు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల నుంచి ఒక్క అధికారి గాని, స్థానిక ప్రజా ప్రతినిధులుగాని వచ్చి రైతులను ఓదార్చకపోవడం అన్యాయం. వరుసగా జరుగుతున్న పంట నష్టం గురించి ప్రభుత్వం ఆలోచించాలి. ప్రతి రైతు ఎకరాకి రూ.30 వేలు ఖర్చు చేశారు.

★ పంట కాలువల్లో పూడిక కూడా తీయలేదు

పంట నష్టం వాటిల్లితే కనీసం అంచనాలు వేయడం లేదు. కౌలు రైతుల్ని అయితే పూర్తిగా గాలికి వదిలేశారు. విత్తనం లేదు, ఎరువు ఇవ్వడం లేదు. కనీసం పంట కాలువల్లో పూడిక కూడా తీయలేదు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు ఏమయ్యాయో అర్ధం కావడం లేదు. రైతులు సమస్యల్లో ఉంటే ప్రభుత్వానికి స్పందించే మనస్థత్వం ఎందుకు లేకుండా పోయిందో అర్ధం కావడం లేదు.

★ రైతుల తరపున ప్రభుత్వాన్ని నిలదీస్తాం

కౌలు రైతుల్ని పట్టించుకోకపోవడం వల్ల దిక్కులేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. గుంటూరు లాంటి జిల్లాలోనే 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వారి కుటుంబాలను ఆదుకునేందుకు ఈ నెల 18వ తేదీన సత్తెనపల్లిలో రైతు భరోసా సభ నిర్వహించి కుటుంబానికి రూ. లక్ష చొప్పున శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్వయంగా ఆర్ధిక సాయం అందచేయనున్నారు. అదే వేదిక నుంచి నష్టపోయిన రైతుల తరపున ప్రభుత్వాన్ని పరిహారం డిమాండ్ చేస్తారు. పంట నష్టంపై ముఖ్యమంత్రి స్పందించాలి. వ్యవసాయ శాఖ నుంచి నివేదిక తెప్పించుకుని ప్రతి రైతుని ఆదుకునే ఏర్పాటు చేయాలి. గత ఏడాది తుఫాను వచ్చినప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ తరఫున నిరసన దీక్షలు చేపట్టాం. శ్రీ పవన్ కళ్యాణ్ గారు రైతాంగానికి మేలు చేసే విధంగా ప్రతి రైతుకీ రూ. 25 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తే.. రూ. 6 వేలు చొప్పున ఇచ్చారు. అదీ తూతూ మంత్రంగా కొంత మందికి మాత్రమే ఇచ్చారు. ఈసారి సంభవించిన విపత్తు కారణంగా రైతులకు అపార నష్టం సంభవించింది. ఎకరాకి రూ. 10 వేల చొప్పున తక్షణ పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ప్రభుత్వ విధానాల కారణంగా యువత వ్యవసాయ రంగానికి దూరమైపోతున్నారు. దేశంలో ఇప్పటికీ 70 శాతం మందికి వ్యవసాయమే జీవనాధారం అయితే, ఇలాంటి రంగాన్ని నిర్లక్ష్యం చేయడం దారుణం. నియోజకవర్గంలో ఏడు లక్షల 75 వేల క్వింటాళ్ల పంట పండితే ఇప్పటి వరకు కేవలం 900 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారు. ఆర బెట్టిన ధాన్యాన్ని కూడా తేమశాతం పేరు చెప్పి ఇబ్బంది పెడుతున్నారు.. క్షేత్ర స్థాయిలో వాస్తవాలు తెలుసుకుని రైతాంగానికి అండగా నిలబడతాం అని అన్నారు.


★రైతు భరోసా కేంద్రం పరిశీలన

ఈ పర్యటనలో భాగంగా చివలూరులో రైతు భరోసా కేంద్రాన్ని శ్రీ మనోహర్ గారు పరిశీలించారు. రైతుల వద్ద ఎంత ధాన్యం కొన్నారు? ఏ పద్దతిలో కొంటున్నారు? కొన్న ధాన్యానికి ఎన్ని రోజుల్లో డబ్బు చెల్లిస్తున్నారు? ఎరువులు ఎంత మందికి ఇచ్చారు? తదితర అంశాలపై ఆరా తీశారు. ధాన్యంలో తేమ తనిఖీ చేసే యంత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు... ధాన్యం కొనుగోళ్ల సమయంలో గోనె సంచులు అందించకపోవడం తదతర సమస్యలు శ్రీ మనోహర్ గారి దృష్టికి తీసుకువచ్చారు.




## అవినీతికి విరామం ప్రశంసనీయం!

శతఘ్ని న్యూస్: వైసీపీ అవినీతిపై జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ట్విట్టర్ లో పోస్టు చేసిన కార్టూను, దానికి జత చేసిన వ్యాఖ్య జనంలోకి జోరుగా చొచ్చుకొని వెళుతున్నాయి. అందరినీ ఆలోచింపచేస్తున్నాయి. ముఖ్యమంత్రి శ్రీ జగన్ ఇటీవల 'మంత్రులందరూ అవినీతికి దూరంగా ఉండాలి' అని సూచించారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో చేసిన ఈ సూచనపై పలు గుసగుసలు వినిపించాయి. వీటన్నింటికీ హైలైట్ గా నిలిచింది శ్రీ పవన్ కళ్యాణ్ ట్వీట్.... 'వైకాపా వారు తాము చేస్తున్న అవినీతికి హాలిడే ప్రకటించడం ఎంతైనా ప్రశంసనీయం'.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 17 డిసెంబర్ 2022




# రైతు భరోసా కేంద్రాల్లోనూ రాజకీయ సిఫార్సులు కావాల్సిందే

*ఎరువులు బ్లాకులో కొనుక్కోవాలి.. ధాన్యం దళారులకు అమ్ముకోవాలి
*పది రోజులైనా పంట నష్టం అంచనా లేదు
*కాలువల నిర్వహణ లేకే పంటలు మునిగాయి
*పంట నష్టం పరిశీలనకు వెళ్లిన శ్రీ నాదెండ్ల మనోహర్ వద్ద సమస్యలు ఏకరువు పెట్టిన రైతులు



శతఘ్ని న్యూస్: 'పంటలు పోయి పది రోజులు గడచింది.. ఇప్పటికీ రైతుని పలకరించిన దిక్కు లేదు.. ఎరువులు బ్లాకులో కొనుక్కోవాలి.. ధాన్యం అయిన కాడికి దళారులకు అమ్ముకోవాలి... రాజకీయ రికమండేషన్లు ఉంటేనే రైతు భరోసా కేంద్రం వద్ద పని జరుగుతుంది.. కాలువల నిర్వహణ లేకే పంటలు దెబ్బతిని పోయాయి. చివరికి కాలువలు కూడా తలా కాస్త వేసుకుని మేమే పూడికలు తవ్వుకుంటున్నాం...' – శుక్రవారం తెనాలి, కొల్లిపర మండలాల్లో తుపాను ప్రభావంతో నష్టపోయిన పంటలను పరిశీలించేందుకు వెళ్లిన జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారి వద్ద రైతులు వెళ్లబోసుకున్న ఆవేదన ఇది. తేలప్రోలు, అత్తోట, కటివరం, చివలూరు, చక్రాయపాలెం తదితర గ్రామాల్లో పర్యటించిన శ్రీ మనోహర్ గారు గాలి వానకు నేల వాలిన వరి పొలాలను పరిశీలించారు. పడిపోయిన పొలాలు ఇంకా నీటిలో నానుతున్న పరిస్థితుల్లో కొంత మేరకు కుళ్లిపోగా, మిగిలినవి మొలకలు వచ్చేశాయి. మురుగు కాలువల నిర్వహణ లేక పది రోజులు గడచినా పొలాల నీరు అలాగే ఉండడాన్ని పరిశీలించారు. కొన్ని గ్రామాల్లో ఆరబోసిన ధాన్యం మొలకలు వచ్చేసింది. రైతు దుస్థితి చూసి శ్రీ మనోహర్ గారు చలించిపోయారు. ప్రతి రైతు కష్టాన్ని పొలం గట్ల మీదనే ఓపికగా ఆలకించారు. రైతు కష్టంలో జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

*ఒక్క అధికారి కూడా పొలం గట్టుకు రాలేదు

తేలప్రోలు–అత్తోట మధ్య రైతుల్ని శ్రీ మనోహర్ గారు పలకరించినప్పుడు ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని రైతులు ఎండగట్టారు. పొలాలు పడిపోయి పది రోజులయినా.. నీరు బయటకు వెళ్లే దారి లేదు. పట్టించుకునే వారు లేరు. అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగి తిరిగి చివరికి మేమే ఎకరాకి రూ. 200 చొప్పున వేసుకుని కాలువకు మరమ్మతు చేసుకున్నాం. రెవెన్యూ అధికారులు గాని, వ్యవసాయ అధికారులు గాని, చివరికి రైతు భరోసా కేంద్రాల నుంచిగాని పంట నష్టం అంచనా వేసేందుకు ఒక్క అధికారి కూడా పొలం గట్టున అడుగు పెట్టలేదు. రైతు భరోసా కేంద్రాల చుట్టూ తిరిగితే మాకు తెలియదు అంటున్నారని ఓ రైతు తెలిపారు. మరో అధికారి మాకు ప్రభుత్వం నుంచి ఆర్డర్ రాలేదు అంటున్నారని వాపోయారు.

*రైతు కష్టాన్ని అడిగే వారు లేరు.. తీర్చే వారు లేరు..

వడ్లు ఇప్పటికే మొలకలు వచ్చేస్తున్నాయి. రైతు కష్టాన్ని అడిగి తెలుసుకునే వారు లేరు.. సమాధానం చెప్పే వారు లేరు.. ఇంకా మాట్లాడితే రాజకీయంగా మీరు ఎటు అని అడుగుతున్నారు. ఏ పార్టీయో తెలుసుకుని సాయం చేస్తున్నారు. గత ఏడాది కూడా పంట నష్టపోయాం. ఈ ప్రభుత్వం వచ్చాక వరుసగా మూడో ఏడాది పంటలు పోయాయి అని మరో రైతు శ్రీ మనోహర్ గారికి చెప్పారు. రైతు భరోసా కేంద్రాల్లో పరపతి ఉన్న వారికి వెంటనే పని జరుగుతోందని, రాజకీయ రికమండేషన్ ఉన్న వారికి ఇంకా వేగంగా పని జరుగుతోందని తెలిపారు. చిన్న సన్నకారు రైతుల్ని పట్టించుకునే దిక్కు లేదని పలువురు రైతులు చెప్పుకొచ్చారు. 80 శాతం కౌలు రైతులమేనని చెప్పిన వారు.. మా వంక అసలు తొంగి చూసే వారు కూడా లేరన్నారు. రెవెన్యూ అధికారులు మా పట్టాదారు పాసు పుస్తకాలపై ముఖ్యమంత్రి గారి ఫోటో ముద్రించే పనిలో బిజీగా ఉన్నారని.. చివరికి ఆ భూమి కూడా మాదేనంటారేమోనని భయంగా ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

*రైతు కష్టాలు శ్రీ పవన్ కళ్యాణ్ కి వివరిస్తా: శ్రీ నాదెండ్ల మనోహర్

మా గ్రామానికి ఆనుకుని ఉన్న గ్రామంలో పంట నష్టం అంచనా వేస్తున్నారు. అదేమంటే అది బాపట్ల జిల్లా అంటున్నారు. నష్టం ఏ జిల్లాలో జరిగినా నష్టమేగా? మేమంతా ఉన్నది ఒకే ప్రభుత్వ పాలనలోనేగా.. రైతులకు నష్ట పరిహారం ఇచ్చే అంశంలో ఎందుకీ వివక్ష అంటూ చక్రాయపాలెం రైతులు వాపోయారు. రైతుల సమస్యలు ఓపికగా విన్న శ్రీ మనోహర్ గారు.. క్షేత్ర స్థాయిలో తన పరిశీలనకు వచ్చిన అన్ని అంశాలు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువెళ్తానని.. రైతుకి న్యాయం చేయడం కోసం అవసరం అయితే జనసేన పార్టీ తరఫున ధర్నాలు చేసేందుకు సైతం సిద్ధమని తెలిపారు. ఏ ఒక్క రైతు అధైర్యపడవద్దన్నారు. ఈ నెల 18వ తేదీన సత్తెనపల్లి వేదికగా కౌలు రైతులకు అండగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు సభ ఏర్పాటు చేశారన్నారు. గుంటూరు జిల్లాల్లో అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన 300 మంది కౌలు రైతులకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందచేయనున్నట్టు తెలిపారు. అదే వేదిక నుంచి రైతుల సమస్యలు ప్రభుత్వానికి వినబడేలా శ్రీ పవన్ కళ్యాణ్ గారు గళం విప్పుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు శ్రీ బండారు రవికాంత్, శ్రీ తోటకూర వెంకటరమణారావు, శ్రీ పసుపులేటి మురళీకృష్ణ, శ్రీ ఇస్మాయిల్ బేగ్, శ్రీ యర్రు వెంకయ్య, శ్రీ దివ్వెల మధుబాబు, శ్రీ కృష్ణమోహన్, శ్రీ రాంబాబు, శ్రీ వేణుమాధవ్, శ్రీ కిషోర్ రెడ్డి, శ్రీహరి రెడ్డి, శ్రీ హరికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.











# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 17 డిసెంబర్ 2022





# కౌలు రైతుల ఆపద్బాంధవుడు పవన్ కళ్యాణ్: పోతిన మహేష్

**కౌలు రైతుల కుటుంబాలకు భవిష్యత్తుపై నమ్మకం భరోసా కల్పిస్తున్న కౌలు రైతు కుటుంబాల పెద్ద కొడుకు పవన్ కళ్యాణ్**

**సీఎం జగన్ ది ఐరన్ లెగ్ పాలన**

**జగన్ పాలనలో రైతులు క్రాప్ హాలిడే ప్రకటిస్తున్నారు**

**రెండు సంవత్సరాలుగా ఖాళీగా కూర్చున్న 56 బీసీ కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లకు శుభాకాంక్షలు**

**అక్రమ నిర్మాణాలకు విజయవాడ నగరం అడ్డాగా మారింది.**



శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లా, సత్తెనపల్లిలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 18 వ తేదీన జరిగే కౌలు రైతుల భరోసా యాత్ర అనంతరమైన జగన్ ప్రభుత్వం కళ్లు తెరుస్తుందా అని, రాష్ట్రంలో మూడు వేల మంది పైచిలుకు కౌలు రైతులు ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నగర అధ్యక్షులు పోతిన మహేష్ శుక్రవారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గుంటూరులో జరిగే కౌలు రైతుల భరోసా యాత్రకు సంబంధించిన పోస్టర్ను నాయకులతో కలిసి విడుదల చేసినారు. పవన్ కళ్యాణ్ గారు ఇప్పటికి 6 జిల్లాల్లో 500 మందికి పైగా కౌలు రైతులకు ఆర్థిక భరోసా కల్పించారని, గుంటూరులో జరిగే ఏడవ కౌలు రైతుల భరోసా యాత్రలో మరొక 300 మందికి ఆర్థిక భరోసా అందించనున్నారని, అనంతపురం కర్నూల్ లో 300 పైగా కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్నందున అక్కడ రెండో విడత భరోసా యాత్ర నిర్వహిస్తారని, రాష్ట్రంలో కౌలు రైతులను ఆదుకునే ఆపద్బాంధవుడు పవన్ కళ్యాణ్ అని, ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా రైతుల కుటుంబాల్లో పిల్లలకు ఉన్నత విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుపై భరోసా నమ్మకం కల్పిస్తున్న పవన్ కళ్యాణ్ గారిని కౌలు రైతుల కుటుంబాల పెద్ద కొడుకుగా కొనియాడుతున్నారని, రాష్ట్రంలో రైతుల కౌలు రైతుల ఆత్మహత్యల లేని రోజు జగన్ గారి పాలనలో లేదని, జగన్ గారి పాలనలో రైతుల జీవితాలు ఉరితాళ్ళకు వేలాడుతున్నాయని, రైతుల పరిస్థితి ఏ విధంగా మారిందంటే చేతికి వచ్చిన పంట నోటి వరకు రావడం లేదని, జగన్ గారి పాలన ఐరన్ లెగ్ లాగా రైతులు పాలిట శాపంలా మారిందని, బటన్ నొక్కడం వల్ల రాష్ట్రంలో ఒక్క రైతు ఆత్మహత్య అన్న ఆగిందాని, సీఎం జగన్ గారి సొంత జిల్లా కడపలో 250 మంది ఆత్మహత్య చేసుకుంటే పవన్ కళ్యాణ్ గారి ఆర్థిక భరోసా కల్పించారని, నేడు సీఎం జగన్ పాలన సాగిస్తున్న గుంటూరు జిల్లాలో 300 మంది ఆత్మహత్య చేసుకుంటే ఆర్థిక భరోసా అందిస్తున్న పవన్ కళ్యాణ్ గారిపై పనికిమాలిన చౌకబారు విమర్శలు చేయడం ఆపి ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు 7 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించడం పై దృష్టి సారించాలని, సత్తెనపల్లి చిన్నోడు బులుగు పార్టీ బ్లూ స్టార్ మంత్రి అంబటి రాంబాబు కు దమ్ముంటే గుంటూరు జిల్లాలో కౌలు రైతుల ఆత్మహత్యలపై మాట్లాడలని, ఎంతమందికి ఏడు లక్షలు నష్టపరిహారం చెల్లించారో సమాధానం చెప్పాలని, రాష్ట్రంలో రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి వచ్చిందంటే ప్రకృతి కూడా రాష్ట్ర ప్రజలను జగన్ కి హాలిడే ప్రకటించమని హెచ్చరిస్తుందని, జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని ఏ రంగము అభివృద్ధి పథంలోకి వెళ్లలేదని జగన్కు హాలిడే ప్రకటించకపోతే రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు తప్పవన్న విషయాన్ని మా పిఏసి చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పదేపదే రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజలు తప్పక జగన్ గారి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలన్నారు.

**రెండు సంవత్సరాలుగా ఖాళీగా కూర్చున్న 56 బీసీ కార్పొరేషన్ చైర్మన్ లకు డైరెక్టర్లకు శుభాకాంక్షలు:**

56 బీసీ కార్పొరేషన్లు రెండేళ్లుగా జగన్ భజన చేయడం తప్ప బీసీలకు ఉపయోగపడింది ఏమీ లేదు. రెండు సంవత్సరాలుగా కాలక్షేపం చేసిన బిసి కార్పొరేషన్ల చైర్మన్ లకు డైరెక్టర్లకు శుభాకాంక్షలు అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. బీసీలలో ఒక్కరికి కూడా ఒక్క పథకం కూడా ఇప్పించ లేకపోయినా పనికిమాలిన కార్పొరేషన్లకు చైర్మన్లు డైరెక్టర్లుగా నియమించిన చైర్మన్లు జగన్ భజన ఇక ఆపాలని, బీసీలను కేవలం సీఎం జగన్ ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే చూస్తున్నారని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు బీసీల అభివృద్ధి ఆత్మ గౌరవం రాజ్యాధికారం కోసం నిరంతరం పాటుపడుతున్నారని అందువలన రాష్ట్రంలో ఉన్న బీసీ లందరూ పవన్ కళ్యాణ్ గారికి అండగా నిలబడి రాబోయే ఎన్నికల్లో గెలిపించాలన్నారు.


**అక్రమ కట్టడాలకు విజయవాడ నగరం అడ్డాగా మారింది:**

అక్రమ కట్టడాలకు బెజవాడ నగరం అడ్డాగా మారిందని, అక్రమ కట్టడాలు యదేచ్ఛగా చేసుకునేందుకు కొద్ది రోజుల క్రితం మేయర్ భాగ్యలక్ష్మి గారికి బెజవాడ వైసిపి కార్పొరేటర్ల మధ్య డీల్ కుదిరిందని, అక్రమ నిర్మాణాలు చేసుకోండి కానీ 40 శాతం పర్సంటేజ్ ఇవ్వాలని మేయర్ చెప్తున్నారని, ఈ 40 శాతం లో సింహభాగం ఎమ్మెల్యేలకు నియోజకవర్గ ఇన్చార్జికు ఇవ్వాలని చెబుతున్నారని, అధికారులకు, కార్పొరేటర్లకు మేయర్ భాగ్యలక్ష్మి గారు కొమ్ము కాస్తున్నారని, ఎమ్మెల్యే లు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు తూర్పు ఇంచార్జ్ దేవినేని అవినాష్ కనుసన్నల్లోనే అక్రమ నిర్మాణాల దందా జరుగుతుందని, విజయవాడ నగర అభివృద్ధికి వైసిపి కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు అడుగడుగునా అడ్డుపడుతున్నారని నిజంగా మున్సిపల్ కమిషనర్ స్వప్నల్ దినకర్ గారికి చిత్తశుద్ధి ఉంటే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని నగర అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు.

## కౌలు రైతు భరోసా యాత్రని విజయవంతం చేయండి: గాదె



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి నియోజకవర్గం లో జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర అధ్యక్షతన కొన్ని నియోజకవరాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బోనబోయిన శ్రీనివాస యాదవ్ పాల్గొని సందేశం ఇచ్చారు.. శుక్రవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న కౌలు రైతు భరోసా యాత్రని ప్రతి ఒక్కరు కలసికట్టుగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నరసరావుపేట, చిలకలూరిపేట, సత్తెనపల్లి, పెదకూరపాడు, గురజాల, మాచర్ల నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలకు పిలువునిచ్చారు.



## జనంలోకి బలంగా దూసుకెళ్తున్న ఇంటింటా జనసేన


శతఘ్ని న్యూస్: అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ఆధ్వర్యంలో.. శుక్రవారం ఇంటింటా జనసేన కార్యక్రమంలో భాగంగా అనంతపురం నియోజకవర్గంలో 12వ డివిజన్ పాతూరు, తిలక్ రోడ్డు నందు క్రియాశీలక సభ్యులను కలిసి వారి ఇంటికి వెళ్లి క్రియాశీలక సభ్యత్వ కిట్లు అందజేస్తూ, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో... ఆ ఆశయాలను వివరిస్తూ ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, లీగల్ సెల్ల అధ్యక్షులు మురళీకృష్ణ, లాయర్ మధు, వంశీకృష్ణ, మెరుగు శ్రీనివాసులు, భవాని నగర్ మంజునాథ్, ప్రవీణ్ కుమార్, వెంకటాద్రి నాయక్, నారాయణ నాయక్, హేమంత్ నాయక్, కళ్యాణ్, కర్ణ , పురుషోత్తం నాయక్, రాజు, మహేష్ కుమార్, పోతురాజుల అశోక్, పబ్బిశెట్టి మంజునాథ్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రతాప్ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 17 డిసెంబర్ 2022




# 1,25,000 జనసేన క్యాలెండర్ల పంపిణీకి సర్వం సిద్ధం



శతఘ్ని న్యూస్: రాజానగరం, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ లక్ష్యసాధనలో భాగంగా రాజానగరం నియోజకవర్గం నుండి ప్రజా నాయకులు బత్తుల బలరామకృష్ణ, శ్రీమతి వెంకటలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఇప్పటి వరకూ జనసేన పార్టీ తరపున చేసిన కార్యక్రమాలు, భవిష్యత్తులో చేయబోయే కార్యచరణతో కూడిన వివరాలతో నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ రాజానగరం నియోజవర్గంలో ఉన్న ప్రతి గడపకు 1,25,000 క్యాలెండర్ లను జనసైనికులు చేరవేయబోతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.





## వైసీపి సీనియర్ నేత జనసేనలో చేరిక





శతఘ్ని న్యూస్: రాజానగరం, సీతానగరం మండలం, కాటవరం గ్రామంలో ఉన్నతమైన రాజకీయ నేపథ్యం ఉన్న సీనియర్ నాయకులు “కాట్రగడ్డ రామారావు చౌదరి” (అబ్బులు చౌదరి) ఈ అసమర్ధ వైసీపీ పాలన పట్ల విసుగు చెంది “పవన్ కళ్యాణ్” ఆశయాలు, రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు “బత్తుల బలరామకృష్ణ” సమర్ధమైన నాయకత్వం పట్ల ఆకర్షితులై శుక్రవారం జనసేన పార్టీలో ప్రముఖ నేతల మదయ్న జాయిన్ అవ్వడం జరిగింది. వారికి రాజానగరం జనసేన నాయకులు బలరామకృష్ణ జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. త్వరలో ఒక సభ ద్వారా వారి అనుచరగణం మొత్తం(వైసీపీ కార్యకర్తలు) జనసేన పార్టీలో జాయిన్ అవ్వబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మట్టా వెంకటేశ్వరరావు, మద్దాల యేసుపాదం, చీకట్ల వీర్రాజు, బండి సత్యప్రసాద్, కొండేటి సత్యనారాయణ, నాయుడు, దాసరి రమేష్, సూరిబాబు, వేగిశెట్టి రాజు, బోయిడి వెంకటేష్, సేనాపతి మహేష్, ఇతర నేతలు పాల్గొన్నారు.



## నెల్లిమర్ల నియోజకవర్గం మండలాల అధ్యక్షులకు ఘనంగా సన్మానం

శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల నియోజకవర్గం మండలాల అధ్యక్షులు సన్మాన కార్యక్రమం శుక్రవారం డెంకాడ మండలం చింతలవలస గ్రామంలో దిండి రామారావు, పిన్నింటి రాజారావు, తొత్తడి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో నాలుగు మండలాల అధ్యక్షులుకి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీమతి పాలవలస యశస్వి, బాబు పాలూరి, తుమ్మె లక్ష్మీరాజ్, బుర్ల విజయ శంకర, నెల్లిమర్ల మండలం అధ్యక్షులు పతివాడ అచ్చం నాయుడు, డెంకాడ మండలం అధ్యక్షురాలు పతివాడ కృష్ణవేణి, భోగాపురం మండలం అధ్యక్షులు వందనాల రమణ, పూసపేట రేగ మండల అధ్యక్షులు జలపారి, అప్పుడు దొర, మత్స్యకార విభాగం కారి అప్పల రాజు, ఈ కార్యక్రమానికి హోస్టాగ్ చేసిన దుక్క అప్పలరాజు, జమ్మి రాజు, పైల శంకర్, రామలక్ష్మణులు, బత్తుల రామారావు, అట్టాడ ప్రమీల, పిల్ల నాని, బుజ్జి జానకిరామ్, శేఖర్, సంతోష్, కురేన సంతోష్, బుడి కృష్ణారావు, నెల్లిమర్ల నియోజకవర్గం జనసైనికులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.





# శతఘ్ని న్యూస్


జనగళమే మా గళం

శనివారం, 17 డిసెంబర్ 2022





## జనసేన నాయకుల ఆధ్వర్యంలో యువశక్తి పోస్టర్ల ఆవిష్కరణ



శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరులో జనసేన పార్టీ ఇన్చార్జ్ డా వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ మండలాల ముఖ్య నాయకులు, వీరమహిళలు కలిసి జనసేన పార్టీ నిర్వహించే యువశక్తి పోస్టర్ లను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ జనసేనాని అదేశాల మేరకు రణస్థలంలో జరగబోయే యువశక్తి రణభేరి కి అల్లూరిసీతారామరాజు జిల్లా నుంచి కూడా జనసైనికులు, ముఖ్యనాయకులు హాజరు కావాలని జనసేన కు యువశక్తి ప్రధాన బలమని, అందరూ కలిసి పనిచేయాలని గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని తెలిపారు. అలాగే జనసేనాని నిర్వహించదలిసిన రైతుబరోసా యాత్రకు మన ప్రాంతంలో కూడా త్వరలోనే రైతుబరోసా యాత్రలో భాగంగా ఆదివాసీ రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర అంశాలను కూడా పరిగణలోకి తీసుకుని జనసైనికులు, నాయకులతో కలిసి ఈ నెలలో ఒక కార్యక్రమం చేస్తూ ముందుకు సాగుదామని యువశక్తి పోస్టర్ ఆవిష్కరణ లో విచ్చేసిన ప్రతి ఒక్కరికి, వీరమహిళలకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పాడేరు మండల ముఖ్య నాయకులు, కార్యనిర్వాహక అధ్యక్షులు వి.సురేష్ కుమార్, కమల్ హాసన్, అశోక్, రమేష్ నాయుడు, సత్యనారాయణ, ఈశ్వర్ నాయుడు, వీరమహిళలు కితలంగి పద్మ, దివ్యలత, జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న, ఈశ్వరరావు, భానుప్రసాద్, చింతపల్లి మండల నాయకులు, వాడకాని నాని, బుజ్జిబాబు, పునిత్, యోగేష్, హుకుంపేట మండల నాయకులు పర్దని రమేష్, అరకువేలీ మండల సమన్వయ కమిటీ సభ్యులు మాదాల శ్రీ రాములు, జనసైనికులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, రాష్ట్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ ఐ పోలవరం మండలం కొలవారి మెరకలో ప్రమాదవశాత్తు గాయపడిన కోలా గోవింద్ కుమారుడు కోలా రమేష్ ని పరామర్శించారు. మరియు అదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన కోలా నాగరత్నం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మండల అధ్యక్షులు మద్దింశెట్టి పురుషోత్తం, ఎంపిటిసి లంకనపల్లి జమ్మి, సాధనాల భాస్కరరావు, గంజా ఏసు, సలాది రాజా, దూడల స్వామి, భీమాల సూరి, వాసంశెట్టి బాబ్జి, లంకనపల్లి వెంకటేశ్వరరావు, కర్రి శేఖర్, నల్ల వెంకట్ ఏయూరి రాంబాబు, కోలా త్రిమూర్తులు, సాధనాల రంగయ్య నాయుడు, పసుపులేటి వీరబాబు, పాల సూర్య ప్రకాష్, వనచర్ల దత్తుడి, కోలా నరేష్, మేడిశెట్టి కృష్ణ, కోలా రాంబాబు, సాధనాల శ్రీను, కోలా పండు, కోలా గోపాలకృష్ణ, కోలా రమేష్, కోలా శంకరం మరియు జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.









రాష్ట్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పితాని బాలకృష్ణ శుక్రవారం ప్రమాదవశాత్తు గాయపడి కాకినాడ ప్రభుత్వ హాస్పటల్లో చికిత్స పొందుతున్న ముమ్మిడివరం నియోజకవర్గం, తానే లంక వాస్తవ్యులు కడలి ఏడుకొండలు ను పరామర్శించి వారికి 1500 ఆర్థిక సహాయం అందించారు. అనంతరం అనారోగ్యంతో కాకినాడలో బెడ్ రెస్ట్ తీసుకుంటున్న జనసేన పార్టీ నాయకులు పెమ్మడి గంగాద్రి ని పరామర్శించారు. తదనంతరం తాళ్లరేవు మండలం పాత కోరంగి గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొంది బెడ్ రెస్ట్ తీసుకుంటున్న జవ్వాది తాతాజీ ని పరామర్శించారు. మరియు ముమ్మిడివరం మండలం గేదెలంక గ్రామంలో హార్ట్ సర్జరీ చేయించుకుని బెడ్ రెస్ట్ తీసుకుంటున్న కొలిశెట్టి నాగేశ్వరరావు ను పరామర్శించారు. వీరి వెంట గుద్దటి జమ్మి, జిల్లా ఉపాధ్యక్షులు సానబోయిన మల్లికార్జున రావు, రాష్ట్ర సహా కార్యదర్శి జక్కం శెట్టి పండు, మండల అధ్యక్షులు అత్తిలి బాబూరావు, టేకు మోడీ త్రిమూర్తులు, చీకట్ల శ్రీను, దూడల స్వామి, మామిడిపల్లి సాయిబాబా, రాచకొండ శ్రీను, చిట్టూరి దొరబాబు, బీమాల సూరి మహేష్, చిన్నారి వెంకటరమణ, చిన్నారి వీరబాబు, నరాల రామకృష్ణ, చిన్న రాజు, బండారి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.




## యువత నైపుణ్యాన్ని ప్రోత్సాహించే మార్గంలో జనసేన

శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల: యువత ని ముందుకు తీసుకొని వెళ్ళాలని అనే ఆలోచన తో జనసేన పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ నాయకురాలు లోకం మాధవి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ఎస్ ఐ మరియు కానిస్టేబుల్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి ఉచితంగా శిక్షణ ఇచ్చే కార్యక్రమం ఒకటి, వాళ్ళ లో క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సాహించే మార్గం లో క్రికెట్ టోర్నమెంట్ లు ప్రతి పంచాయతీ నుంచి యువత పాల్గొనేలాగా చేసి వారికి మంచి బహుమతులు ఇచ్చి యువత ని ప్రోత్సాహిస్తామని లోకం మాధవి తెలిపారు. కార్యక్రమం లో రాష్ట్ర మత్స్యకార కార్యదర్శి కర్రి అప్పలరాజు, డెంకాడ, భోగాపురం, పూసపాటిరేగ మండల అధ్యక్షులు పతివాడ కృష్ణవేణి, వందనాల రమణ, జలపారి శివ, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కోఆర్డినేటర్ గుడివాడ జమ్మరాజు పార్టీ సీనియర్ నాయకులు పల్ల రాంబాబు, పైల శంకర్, గోవింద్, శిరుగుడి వెంకటేష్, పిడుగు జోగారావు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 17 డిసెంబర్ 2022




## 53వ నెంబర్ తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలి: రెడ్డి అప్పలనాయుడు




శతఘ్ని న్యూస్: ఏలూరు నియోజకవర్గంలో మున్సిపల్ కార్పొరేషన్ వారు ఇటీవల విడుదల చేసిన 53 నెంబర్ తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలని ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు డిమాండ్ చేసారు.. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ లో శుక్రవారం జరిగినటువంటి తీర్మానాల్లో 53వ తీర్మానం.. చనిపోయినటువంటి డెడ్ బాడీల మీద కూడా ఏలూరు కార్పొరేషన్ వ్యాపారం చేయాలనుకుని తీర్మానం చేసిందని ఇంతకంటే దిగజారుడు పరిపాలన ఏ రాష్ట్రంలో ఏ దేశంలో కూడా ఉండదనేది స్పష్టంగా ఈ తీర్మానాల ద్వారా మనకు అర్థమవుతుందన్నారు.. అదేంటంటే ఏ డెడ్ బాడీ అయినా సరే దహన సంస్కారాలు చేయడానికి 5000 రూపాయలు మున్సిపల్ కార్పొరేషన్ కి కట్టాలని అక్కడ పనిచేస్తున్నటువంటి కాటికాపర్లుగా ఉన్న వాళ్ళందర్నీ మైంటైన్ చేయాలని 5000 రూపాయలు ఒక్కొ డెడ్ బాడీకి కట్టాలని తీర్మానం చేశారు..ఈ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కానీ ఈ పాలకవర్గంకాని ఎన్నుకున్నటువంటి సభ్యులు ఏం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు... ఒక పేదవారు ఎవరైన చనిపోయినప్పుడు చాలా స్వచ్ఛంద సంస్థలైన ఫ్లాష్ సంస్థ, మానవతా అనే స్వచ్ఛంద సంస్థ కావచ్చు అనేక స్వచ్ఛంద సంస్థలు ఫెజర్ బాక్సులు గాని వెహికల్ గాని ప్రొవైడ్ చేస్తున్నాయని అన్నారు.. చనిపోయిన డెడ్ బాడీ నీ తీసుకెళ్లి ఒక 500, 1000 రూపాయలు కట్టెలు కొనుక్కుని వెళ్లి ఒక 500 కాటి కాపరికి ఇస్తే ఒక రెండు మూడు వేలు లో దాహన సంస్కారాలు అయిపోతున్నాయి..ఇంత చెత్త ప్రభుత్వం చెత్త పై పన్ను వేసి చెత్త ఆలోచనలు కలిగినటువంటి ప్రభుత్వం.. ఈ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్నటువంటి ఏలూరు కార్పొరేషన్ వారు గాడిదలు కాస్తున్నారా అని తీవ్ర స్థాయిలో మండి పడ్డారు...ఇవాళ 5000 రూపాయలు ప్రతి బాడీకి చాలాన కట్టాలని తీర్మానించడం ఇంతకంటా నీచమైన దుర్మార్గమైన ఆలోచనలు ఉన్నాయా.. వాటిని ఈ జనసేన పార్టీని తీవ్రంగా ఖండిస్తున్నాం.. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, మీరు కార్పొరేషన్ నుంచి కోట్లాది రూపాయలు పన్నులు కలెక్ట్ చేస్తున్నారని వాటిని కాటికాపరికి జీతం ఇవ్వాలని, అక్కడ మెయింటినెన్స్ చూసుకోవాలని సూచించారు.. అంతేకానీ ఇప్పుడు 5000 రూపాయలు అడిగారు రేపు పొద్దున్న వాళ్ళ కిడ్నీలు కూడా అమ్మేసే పరిస్థితి తెస్తారని ఏలూరు మున్సిపాలిటీ అధికారులను మేయర్ గారిని వీళ్ళందరికీ హెడ్ గా ఉన్న ఎమ్మెల్యే గారు కూడా ఇలాంటి దుర్మార్గమైన ఆలోచనలు చేస్తూ తీర్మానం చేయడం ఇంతకంటే దుర్మార్గమైన పని ఉండదని హెచ్చరిస్తూ జనసేన పార్టీ నుంచి ఈ తీర్మానం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జనసేన రవి, నాయకులు బోండా రాము నాయుడు, నిమ్మల శ్రీనివాసరావు, కందుకూరి ఈశ్వరరావు, రాచప్రోలు వాసు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి వైద్య సహాయం చేసిన వాడరేవు గ్రామ జనసైనికులు



శతఘ్ని న్యూస్: చీరాల నియోజకవర్గం వాడరేవు గ్రామంలో ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న చిన్నారికి వైద్య సహాయం కింద 25,000 రూపాయలు వాడరేవు జనసేన పార్టీ కార్యాలయంలో చిన్నారి కుటుంబ సభ్యులకు ఇచ్చినటువంటి వాడరేవు గ్రామ జనసైనికులు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, చిన్నారావు గంగిరి, బలగం వెంకటేష్, మహేష్, రాజు మరియు ప్రసాద్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తా: పాలక వినోద్

**జనసేనలో చేరిన జైభీమ్ యువజన నాయకుడు పాలక వినోద్**

**పాలక వినోద్ ని కండువా వేసి జనసేన పార్టీలోకి ఆహ్వానించిన వీరఘట్టం మండలం జనసేన నాయకుడు మత్స.పుండరీకం, జనసేన జానీ**

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం నడిమికెళ్ల గ్రామానికి చెందిన జైభీమ్ యువజన నాయకుడు పాలక వినోద్ శుక్రవారం జనసేన పార్టీ లో చేరారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ మత్స పుండరీకం, జనసేన జానీలు వినోద్ కు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాలక వినోద్ మాట్లాడుతూ నేను పవన్ కళ్యాణ్ అభిమానిని, మా గ్రామంలో జనసేన పార్టీ కి అండగా ఉండాలనేది నా కోరిక, మా గ్రామంలో ఇంతవరకు ఎవరు జనసేన పార్టీ తరుపున ఒక్కరూ వుండకపోవడం చూసాను. ఇకనుండి మా గ్రామానికి సేవ చేయాలని, ప్రజలకు అండగా ఉండాలని, జనసేన పార్టీ సిద్ధాంతాలు, శ్రీ పవన్ కళ్యాణ్ గారి కౌలు రైతులకు అండగా నిలిచి ఆదుకొంటున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని దృఢ నిచ్చయంతో వున్నాను. వీరఘట్టం మండలం జనసైనికులతో కలిసి పనిచేస్తాను, మా గ్రామంలో జనసేన పార్టీ బలోపేతం చేయడానికి నావంతు కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. అనంతరం మత్స.పుండరీకం, జనసేన జాని మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రతి గ్రామంలో ఒక్కడితో మొదలై జనప్రభంజనంగా మారుతుదని, రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం సాధించి ప్రజా ప్రభుత్వం స్థాపిస్తుందని అన్నారు. దత్తి గోపాల కృష్ణ, వావిలపల్లి నాగభూషన్ లు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో జనసేన పార్టీ అభివృద్ధి కి యువత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రఘుమండల గణేష్, గోలి అనిల్, దూసి సందీప్, రౌతు గోవింద, కర్ణేన సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మౌలిక వసతులు కల్పించండి.. జనసేన వినతిపత్రం



శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, పెదబయలు మండల అధ్యక్షులు జాగరపు పవన్ కుమార్ శుక్రవారం జిల్లా చైర్ పర్సన్ సుభద్రను కలసి పెదబయలు మండలం ఆదివాసి గిరిజన ప్రాంతంలో అభివృద్ధి కొరకై, ఆ పంచాయతీ యొక్క ప్రధాన సమస్యలైన మంచినీటి, డ్రైనేజ్, అరడకోట సెగ్మెంట్, బస్స్టాండ్, టూరిజం శాఖ పరిధి సమస్య, బొండారివాటర్ పాలు సమస్య , మొదలైన సమస్యలను.. అదేవిధంగా ఈ మారుమూల గిరిజన ప్రాంతంలో రోడ్ సౌకర్యం, సెల్ టవర్లు ఏర్పాటు చేయాలని, రోడ్ సౌకర్యం లేనందున ఈ మారుమూల ప్రాంతంలో అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితి ఉండటం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించి.. అలాగే మండల పరిస్థితిలో ఉన్నటువంటి అనేక విషయాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని వినతి పత్రము అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెదబయలు మండలం అధ్యక్షులు జాగరపు పవన్ కుమార్, మండల నాయకులు కళ్యాణ్ కుమార్, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.


## అభివృద్ధి కోసం జనసేన కు ఒక అవకాశం ఇవ్వండి: రామ శ్రీనివాస్



శతఘ్ని న్యూస్:రాయచోటి: అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణ పరిధిలో ఉన్న సమస్యలను ఉద్దేశించి జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా కేంద్రం అవ్విన రాయచోటి పట్టణంలో మురికి కాలువలు, సి సి రోడ్లు అభివృద్ధికి నోచుకోని ప్రాంతంగా మిగిలిపోయింది. అలానే ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ పాడైపోయి తేలికపాటి వర్షానికే రోడ్లు అధ్వానంగా అడుగుకో గుంత, గజానికో గొయ్యిలా మారి ప్రయాణ రాక పోకలకు స్థానికులు చాలా రకాల ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మూడున్నర సంవత్సరాలుగా చిన్న పాటి అభివృద్ధి పనులు చేపట్టిన పాపాన పోలేదు, ఇక్కడ స్థానిక శాసనసభ్యులు ప్రజలు ఆయన మీద నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యత కూడా పక్కన పెట్టి ఆయన వ్యక్తిగత స్వార్ధ రాజకీయలబ్ధి, ఆయన సొంత వర్గీయుల అభివృద్ధి విషయంలో వున్నంత శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో లేదు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిధులు మంజూరు చేసినా ఆ నిధులను అభివృద్ధి అవసరాలకు కాకుండా పక్క దారి మళ్ళించిన కారణంగా ఎక్కడ వేసిన గొంగళి అన్నట్లు అక్కడే నిలిచిపోయింది. వారి మాటల్లో మాత్రం అభివృద్ధి పదాలు అద్భుతంగా ఉంటాయి, చేతలకు వచ్చే సరికి కంటి చూపు మేర ఎక్కడా కనిపించడం లేదు. ఇప్పటికైనా పాలకులు, ప్రజలు, ఓటు ద్వారా అప్పచెప్పిన బాధ్యతను గుర్తెరుగుతారని, అలానే అధికారులు కూడా ప్రజా సమస్యలపై వారి అవసరాలకు అనుగుణంగా పనిచేయాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో మా అధినాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఒక అవకాశం ఇవ్వండి ప్రజా సంక్షేమ అభివృద్ధి అనేది మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయచోటి అసంబ్లీ జనసేన ఇంచార్జ్ షేక్ హసన్ భాష, జిల్లా కార్యక్రమాల సభ్యులు షేక్ రియాజ్, నాయకులు, జనసైనికులు, స్థానికులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 17 డిసెంబర్ 2022


## నిండా మునిగిన కంచ కోడూరు రైతులు

శతఘ్ని న్యూస్: పెడన: ఇటీవల కురిసిన వర్షాలతో గూడూరు మండలం, కంచ కోడూరు గ్రామంలో చేతికొచ్చిన పంట పొలాలు మునిగిపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. వరి కోత అయ్యి, వరి పనలు నీటిలో మునగడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. పొలాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల మినుము పైరు పూర్తిగా కూడా దెబ్బతింది. వర్షం నీరు పోయేటందుకు మురికి కాలువలు సరిగా లేకపోవడం వల్ల ఎక్కువగా నష్టపోయామని రైతులు వాపోతున్నారు. నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని, ఎకరానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బత్తిన హరి రామ్, ఎస్ వి బాబు, గంటా రవి, గుడివాడ రాజా, ఉడుముల ప్రతాప్, మున్నా, శీరం సంతోష్, గల్లా హరీష్, కనపర్తి వెంకన్న, సీట్ల నవీన్ కృష్ణ, దాసరి నాని, పినిశెట్టి రాజు, ఒగ్గు సాయి, పెద్ద ఎత్తున జనసైనికులు పాల్గొన్నారు.



## వైసీపీ ప్రభుత్వాన్ని తిప్పి కొడదాం: సిరిపోతు ప్రసాద్



శతఘ్ని న్యూస్: మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ సిరిపోతు ప్రసాద్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులకి పెద్ద మోసం చేశారు. ఆయన వచ్చిన తర్వాత ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామని చెప్పారు కానీ ఇంతవరకు ఆయన చేయలేదు ఆయన వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు కావస్తుంది. ఇంకొక సంవత్సరంలో మళ్లీ ఎన్నికలు వచ్చేస్తున్నాయి కానీ ఇంతవరకు నిరుద్యోగుల్ని పట్టించుకోలేదు. నిరుద్యోగులు అందరూ ఒకటే అడుగుతున్నారు ఏ మొహం పెట్టుకొని మళ్ళీ ఓట్లు అడగడానికి వస్తాడు ఈ జగన్మోహన్ రెడ్డి. ఈసారి ప్రజలని పాలించే నాయకుడు కాదు మాకు కావాల్సింది ప్రజలే పాలించే నాయకుడు కావాలి అని నిరుద్యోగులు అందరూ చెప్తున్నారు. ఈసారి ఏదేమైనా 2024లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన జెండా ఎగురుతుందని పవన్ కళ్యాణ్ సీఎం అవుతారని నిరుద్యోగులు గట్టిగా చెప్తున్నారు. ఎన్నో ప్రభుత్వాలు వస్తున్నాయి పోతున్నాయి కానీ ఏ ప్రభుత్వం కూడా మా వీరఘట్టం ని పట్టించుకోవట్లేదు మాకు ఒక బస్ స్టాప్ కావాలని ఎంతోమంది నాయకులకి అడిగాము కానీ ఎవరూ పట్టించుకోలేదు. శ్రీకాకుళంలో జరిగిన జనసేనపార్టీ నియోజకవర్గం సమావేశానికి హాజరైన పీఏసీ సభ్యులు నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకుని వెళ్ళాము ఆయన హామీ ఇచ్చారు 2024 లో వచ్చేది మన జనసేన ప్రభుత్వమే వైసీపీ ప్రభుత్వాన్ని తిప్పి కొడదాం అని చెప్పారు. ఈ ప్రభుత్వం దోచుకుంటున్న డబ్బుని ప్రజలకు వివరించేలా మండల జన సైనికులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన చెప్పారు. పవన్ కళ్యాణ్ ప్రెస్ మీట్ పెడితే భయం పవన్ కళ్యాణ్ మాట్లాడితే భయం పవన్ కళ్యాణ్ వెహికల్ కొంటే భయం పవన్ కళ్యాణ్ రోడ్డు మీదకు వచ్చి తిరిగితే భయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 151 మంది ఎమ్మెల్యేలు 22 మంది ఎంపీలు ఒకే ఒక్క వ్యక్తికి భయపడుతున్నారా అంటే ఆ వ్యక్తి వీళ్ళ కన్నా బలమైన వ్యక్తి అయి ఉండాలి లేదంటే వీళ్ళ కన్నా ఎక్కువగా పని చేయగల సత్తా ఉన్నవాడైనా అయి ఉండాలి రాష్ట్రం మొత్తం ఏ ఊర్లో చూసినా ఏ జిల్లాలో చూసిన ఏ మండలంలో చూసిన వైయస్సార్సీపి ప్రభుత్వం చేసేదేం లేదు పొడిచేది ఏం లేదు వస్తుంది డబ్బులు లాక్కుంటుంది రాష్ట్రాన్ని తాకట్టు పెడుతుంది అప్పులు చేస్తుంది అని అంటున్నారు తప్ప అభివృద్ధి చేస్తున్నారు అని రాష్ట్రంలో ప్రజలందరూ చెబుతున్నారు ఇప్పటికైనా కళ్ళు తెరవండి పరిపాలన చేయండి అంతేగాని ప్రజల సొమ్మును తిని మళ్ళీ ఆ ప్రజలను మీరు పట్టించుకోవడం లేదు ఎలక్షన్ టైం లో వస్తున్నారు ఓట్లడుగుతున్నారు వెళ్ళిపోతున్నారు తర్వాత ఎక్కడ నాయకులు అనే పరిస్థితిని తీసుకొస్తున్నారు. ఇప్పటికైనా మనం మారుదాం మన ప్రభుత్వాన్ని మారుద్దాం మంచి వ్యక్తికి ఓటు వేసి గెలిపించుకుందాం అంటున్న రాష్ట్ర ప్రజలు.

## పవన్ కళ్యాణ్ కి ఘనంగా స్వాగతం పలుకుదాం: నేరేళ్ళ సురేష్

శతఘ్ని న్యూస్: గుంటూరు: ఆరుగాలం కష్టపడి పండించిన పంట ప్రకృతి వైపరిత్యాలతో చేతికిరాక ఒకవైపు అదృష్టవశాత్తూ పంట చేతికి వచ్చినా కనీస మద్దతు ధర రాకపోవడంతో అప్పులపాలై ఆదుకునే దిక్కులేక బలవన్మరణాలకు పాల్పడ్డ కౌలు రైతుల కుటుంబాలను ఆదుకునేందుకు ఆదివారం సత్తెనపల్లి వస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి ఘన స్వాగతం పలకాలని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నెరేళ్ల సురేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం పవన్ కళ్యాణ్ పర్యటించే ప్రాంతాలను సురేష్ పరిశీలించారు. ఏటుకూరు ప్రాంతంలోని కూడలిని, చుట్టుగుంట సెంటర్లను పరిశీలించి ట్రాఫిక్ కి ఇబ్బంది కలగకుండా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రాక సందర్భంగా భారీ సంఖ్యలో ప్రజలు, అభిమానులు పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో జనసైనికులు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ప్రధానంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో వస్తారని వారికి రక్షణగా నిలవాలని కార్యక్రమ వాలంటీర్లను, పోలీసులను కోరారు. అక్కడికి వచ్చిన ప్రజలకు మంచినీరు, మజ్జిగతో పాటూ ఓ ఆర్ యస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచామని అలాగే స్పెషల్ అంబులెన్స్ ని కూడా ఏర్పాటు చేసినట్లు నేరేళ్ళ సురేష్ తెలిపారు. స్థలాన్ని పరిశీలించిన వారిలో కార్పొరేటర్ దాసరి లక్ష్మీదుర్గ, జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకట రత్తయ్య, దాసరి వాసు, డివిజన్ అధ్యక్షుడు విష్ణుమొలకల వీరాంజనేయులు, నగర కార్యదర్శి బందెల నవీన్ కుమార్, అంకిరెడ్డి శ్రీనివాస్, శివాలశెట్టి శ్రీనివాస్, బోరుగడ్డ సాయి తదితరులు పాల్గొన్నారు.



## దర్గా ఉరుసునకు హాజరైన కదిరి శ్రీకాంత్ రెడ్డి



శతఘ్ని న్యూస్: తాడిపత్రి: పెద్దవడుగురు మండల జనసేన పార్టీ అధ్యక్షులు దూద్ వలి ఆహ్వానం మేరకు మండలంలోని అప్పెచెర్ల గ్రామంలో దర్గా ఊరుసునకు హాజరైన తాడిపత్రి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి నియోజకవర్గ నాయకులు కిరణ్ కుమార్, యాడికి మండల అధ్యక్షులు సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు జాకీర్ హుస్సేన్, తాడిపత్రి పట్టణ ఉపాధ్యక్షులు హర్షద్ అయుబ్, గోపాల్ ప్రధాన కార్యదర్శులు కొండాశివ, రసూల్, మణికంఠ, నాగర్జున పెద్దవడుగురు మండల ఉపాధ్యక్షులు మహేష్ రెడ్డి, మహేంద్ర, హాజి, రామ్మోహన్, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ధ్వంసానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి: మర్రెడ్డి శ్రీనివాస్



శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా అనపర్తినియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం. ఈచర్యలను ఖండిస్తున్న అనపర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ సంఘటనాస్థలానికి వెళ్లి విగ్రహం ద్వంసానికి కి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని. అంబేద్కర్ పేరు పెడతానని మాట ఇచ్చారు అని దళిత సోదరులు తెలియజేస్తున్నారు ఇప్పుడు ఇలా చేయడం ఏమిటి అని అలాగే ఈ సమస్యను పెద్దది చేయకుండా అధికారులు వెంటనే పరిష్కరించాలి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమన్వయకర్త నాగు, బిక్కవోలు మండలఅధ్యక్షులు ఇందల వీరబాబు అనపర్తి మండల అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు అశోక్, కొండబాబు బిక్కవోలుమండలకమిటీ సభ్యులు కర్రి శ్రీను, బాలు,పందలపాక గ్రామ ఉపఅధ్యక్షులు పతివాడ శ్రీను, గంగరాజు, జనసేననాయకులు ప్రసాద్, రాకేష్ ,నాగూర్, చందు, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 17 డిసెంబర్ 2022






## పిఠాపురం ప్రజా సమస్యలపై పోరాట యాత్ర డాక్టర్ పిల్లా శ్రీధర్

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ పిఠాపురం పట్నం 12 వ వార్డు, 24 వ వార్డు, 29 వ వార్డు లో పలు ప్రజా సమస్యల నిమిత్తం పర్యటన పుణ్యమంతుల సోమరాజు అను ఒంటరి మహిళలకు ఏ ఆధారం లేక పెన్షన్ రాక అవస్థలు పడుతున్నటువంటి ఆమెను జన సైనికుల సహకారంతో పరామర్శించిన పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ అనంతరం వారి కుటుంబ అవసరాల నిమిత్తం కొంతమేర ఆర్థిక సహాయం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా వేల్పుల చక్రధర్, రెడ్డిపల్లి బాబురావు, పల్నాటి మధు, పసుపులేటి గణేష్, తోటకూర వెంకటరావు, పిట్ట చిన్న, మరియు జన సైనికులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది.

## రెడ్డి మనోహర్ ను పరామర్శించిన డాక్టర్ పిల్లా శ్రీధర్

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గ జనసైనికులు కార్యకర్త అయినటువంటి రెడ్డి మనోహర్ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ఈరోజు వరకు పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి మన రెడ్డి మనోహర్ కొద్దిరోజుల కిందట యాక్సిడెంట్ కారణంగా కాలుకి గాయమవడంతో ఇంట్లో బెడ్ రెస్ట్ తీసుకున్నటువంటి రెడ్డి మనోహర్ని పిఠాపురం నియోజవర్గ జనసేన నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ పరామర్శించి మనోధైర్యాన్ని నింపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వేల్పుల చక్రధర్, రెడ్డిపల్లి బాబురావు, పల్నాటి మధు, పసుపులేటి గణేష్, తోటకూర వెంకటరావు, పిట్టా చిన్న, మరియు జన సైనికులు పాల్గొనడం జరిగింది.



## తన్నీరు గోపీనాథ్ ను పరామర్శించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండల ఉపాధ్యక్షుడు తన్నీరు గోపీనాథ్ గురువారం రాత్రి మైలవరం నుండి పెనుగంచిప్రోలు వస్తుండగా మార్గ మధ్యలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శిలు రవి, సురేష్, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులు శివ, విజయవాడలోని ఆంధ్ర హాస్పిటల్ కు వచ్చి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకొని, వారి తల్లిదండ్రులతో మాట్లాడి ధైర్యం చెప్పి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది.

## విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయాలి: డా.యుగంధర్ పొన్న




శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు నియోజకవర్గం, వెదురు కుప్పం మండలం, సోక్రటీస్ విద్యా సంస్థలో నిర్వహించిన, హృదయ వికాస తరగతి విద్యార్థుల్లో నూతన ఉత్తేజం నింపిన నియోజకవర్గం జనసేన ఇంచార్జి డా. యుగంధర్ పొన్న. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసేలా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలని అన్నారు.

## బల్గురి సాగర్ కు నివాళులర్పించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ సూచనల మేరకు జగ్గయ్యపేట నియోజకవర్గం, పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో జనసేన పార్టీ మండల కార్యదర్శి బల్గురి సాగర్ మరణించారు. జనసేన నాయకులు శుక్రవారం సాగర్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్గించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బోలియశెట్టి శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాడిశ మురళీకృష్ణ జిల్లా కార్యదర్శి మనుబోలు శ్రీనివాసరావు మరియు పెనుగంచిప్రోలు మండల అధ్యక్షులు శివ, జగ్గయ్యపేట నియోజకవర్గం నాయకులు మండల నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మాండూస్ తుఫాను బాధిత రైతులను ఆదుకోండి: నల్లల రామకృష్ణ




శతఘ్ని న్యూస్: మాండూస్ తుఫాను దెబ్బకు నష్ట పోయిన రైతులకు ప్రభుత్వము సత్వరమే నష్ట పరిహారం అందించాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి నల్లల రామకృష్ణ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌతులపూడి, శంఖవరం, ప్రత్తిపాడు, ఏలేశ్వరం తదితర మండలాల్లో కూడా వందలాది హెక్టార్ల విస్తీర్ణంలో వరి పన మీద ఉండగా తడిసి పోవడం జరిగింది. కొన్నిచోట్ల ధాన్యం కుప్పలుగా పోసి ఉండగానే ఈ తుఫాను రావడం తో అడుగుపొర మొత్తం మొలకలు రావడం, రాశి తడిసిపోయి మరలా ఆరబెట్టాల్సి రావటం వల్ల రైతు కు ఖర్చులు పెరిగి మూలిగే నక్క పై తాటికాయ పడ్డట్టుగా అయింది. అంతేకాకుండా రెండు రోజులు పాటు వచ్చిన వర్షాలు వలన తడిచిన వరిని రైతు తిరిగి ఆరబెట్టడానికి అయ్యే ఖర్చు అదనంగా పెరిగి రైతుకు నిరాశకు గురి కావటం జరుగుతుంది. అయితే మెట్ట ప్రాంతంలో ధాన్యపు పంట అసలే అంతంత మాత్రంగా ఉత్పాదకత ఉంటుంది. కాబట్టి రైతులకు దాన్యం ఆరబెట్టడానికి అయిన అదనపు ఖర్చు మొత్తం ఆయా రైతులకు పనికి ఆహార పథకం ద్వారా మస్తర్ వేసి రైతులకు ప్రభుత్వము తక్షణమే ఉపశమనం కల్పించాలి. అంతేకాకుండా తడిచిన ధాన్యం గ్రేడింగ్లతో సంబంధం లేకుండా తేమ శాతం పేరుతో వంకలు పెట్టకుండా మొత్తం ధాన్యాన్ని ప్రభుత్వం రైతులు వద్ద నుంచి కచ్చితంగా తీసుకోవాలి. తీసుకునే క్రమంలో ప్రభుత్వ నియమాలు అనుగుణంగానే వ్యవహరించాలి తప్ప సేకరణలో తేమ కు నష్టపరిహారంగా అదనపు ధాన్యాన్ని రైతుల నుండి మిల్లర్లు దోచుకోకుండా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. రైతులు కు తుఫాను నష్టాన్ని ప్రకటించి వెంటనే ఇప్పించి వారిని వడ్డీలు బారినుండి తప్పించాలి. అంతేకానీ తూ..తూ.. మంత్రపు చర్యలతో ప్రభుత్వము చేతులు దులుపుకోవాలని చూస్తే జనసేన చూస్తూ ఊరుకోదు.

## కౌలు రైతు భరోసా యాత్రను విజయవంతం చేయండి: సయ్యద్ నాగుర్ వలి




శతఘ్ని న్యూస్:సత్తెనపల్లి: కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా ఈనెల 18న ఆదివారం సత్తెనపల్లి నియోజకవర్గంలోని ధూళిపాళ గ్రామంలో జరిగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేయాలని నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగుర్ వలి పిలుపునిచ్చారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మృతి చెందిన 300 మంది కౌలు రైతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చెక్కును అందజేయనున్నట్లు వారు తెలిపారు. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జనసైనికులు వీర మహిళలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని జనసేన పార్టీ నకరికల్లు మండలం వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ నాగుర్ వలి తెలిపారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 17 డిసెంబర్ 2022







శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం








## జనవాణి

### జనసేన భరోసా

**యువతకు కావల్సింది నిరుద్యోగ భృతి కాదు, ఉద్యోగ కల్పన**

## 2023

2023 నూతన సంవత్సర క్యాలెండరులో మీ వ్యాపార వ్యక్తిగత ప్రకటనల కొరకు సంప్రదించండి

### February

| Sun | Mon | Tue | Wed | Thu | Fri | Sat |
|---|---|---|---|---|---|---|
| | | | 1 | 2 | 3 | 4 |
| 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 |
| 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 |
| 26 | 27 | 28 | | | | |






ప్రకటనల కొరకు సంప్రదించండి
9440176789

₹ 3000 కి 30 కాపీలు
₹ 4000 కి 40 కాపీలు
₹ 5000 కి 50 కాపీలు

ప్రకటనల కొరకు సంప్రదించండి
9440176789

2023 నూతన సంవత్సర క్యాలెండరులో మీ వ్యాపార వ్యక్తిగత ప్రకటనల కొరకు సంప్రదించండి

9440176789



సాటి మనిషి కన్నీళ్లు తుడవలేని
అధికారం ఎందుకు ?




పార్టీకి అండగా మన వంతు బాధ్యతగా విరాళాలు అందించే కార్యక్రమమే
నా సేన కోసం... నా వంతు
ప్రజలకు అండగా ఉండే జనసేన కోసం
ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ
బ్యాంక్ ఖాతాకు అనుసంధానం అయిన
PhonePe
Paytm
Google Pay
UPI
UNIFIED PAYMENTS INTERFACE
7288040505 (or) 7288040505@upi
ప్రక్రియ ద్వారా చాలా సులభంగా
రూ.10 నుండి పార్టీకి విరాళంగా అందించవచ్చు.
NOTE: Please furnish the details of the Donor
(PAN, Address) for tax exemption (U/s 80 GGC and 80 GGB)
to the mail Id: onlinedonations@janasenaparty.org
VOTE FOR GLASS
/JANASENAPARTY
DOWNLOAD
JANASENA ASTHRA
GET IT ON Google Play
Download on the App Store




భవిష్యత్తు జెండాని మోయటం కంటే
బాధ్యత ఏముంటుంది.
ఒక తరం కోసం యుద్ధం చేయటం కంటే
సాహసం ఏముంటుంది.
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 17 డిసెంబర్ 2022

